## కబడ్డీ పోటీల్లో మహిళలదిపై చేయి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక చెప్పే హైస్కూల్లో గురువారం జరుగుతున్న కబడ్డీ పోటీల్లో సీనియర్ బాయ్స్ విన్నర్స్‌గా ఎం జె పి సదుం బాయ్స్ చౌడేపల్లి మండలం జడ్పీ హైస్కూల్ పుదీ పట్ల బాలికల విభాగంలో విన్నెర్స్‌గా జడ్పీ హైస్కూల్ పుదుపట్ల రన్నర్స్ గా జడ్పీ హైస్కూల్ చౌడేపల్లి బాలికలు మండలంలోని కబ్బడీ లోమంచి పేరు సంపాదించుకున్న మండలంలో జోనల్ స్పోర్ట్స్ రావడం చౌడేపల్లి మండల ప్రజలు చేసుకునే పుణ్యమని పిల్లల తల్లిదండ్రులు అన్నారు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులకు స్పోర్ట్స్ టీచర్లకు అభినందనలు తెలిపారు మంత్రి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మురళి ఈశ్వరయ్య దేవదానం మునిరత్నం పాల్గొన్నారు.

## నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర - తిరుపతి: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే ఛానల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు 2023 సంవత్సరానికి గానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించిందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవం పార్ట్- 1 ప్రేక్షకులను అలరించిందని, ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సిద్ధమైందన్నారు. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు-రష్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. ఈ నెల 5 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు లో ప్రసారం అవుతుందని చెప్పారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి సమిష్టి కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్లపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం పార్టీ సమావేశం నిర్వహించారు గ్రామకమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్ల , యూనిట్, ఇన్చార్జీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో భవిష్యత్తుకు గ్యారెంటీ,ఇది బాబు గ్యారెంటి ఓట్లు పరిశీలన సంబంధించిన విషయాలు పై చర్చించడం జరిగింది.కొత్త ఓటరు లిస్ట్‌లో పాత ఓటరు లిస్ట్ మాదిరిగా యధా తధంగా రెండుసార్లు నమోదు అయిన వాటిని మృతి చెందిన వారిని గడపగడపకు వెళ్లి పరిశీలన చేయాలని పిలుపునిచ్చారు రెవిన్యూ అధికారులు, వారికి ఇచ్చిన సమయంలో ఎలా పరిశీలించారు మండలం రెవెన్యూ యంత్రాంగం పనితీరు అర్థం కావట్లేదన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేతగాని కారణాలవల్ల ,తెలుగు గంగ నీరు రైతులకు ఇవ్వకుండా నిలుపుదల చేయదంతో మండలంలో సుమారు 10 వేల ఎకరాలు పంటలు సాగు చేరిన దుస్థితిలో ఉన్నాయన్నారు విమర్శించారు. అంతేకాకుండా ప్రభుత్వ చర్యల వల్ల రైతులకు విద్యుత్ సరఫరా 7 గంటలు అని చెప్పి కనీసం 4 గంటలకు కూడా రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు ప్రభుత్వం చేపడుతున్న వైఫల్యాలు పై ప్రతి గ్రామంలో రైతులు వద్ద చర్చించి రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రదీప్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం చిగురువాడ సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగనందరెడ్డి, తిరుపతి రూరల్ మండల మాజీ ఎంపిపి పొట్టేలు మునిస్వామి, శ్రీరాములు, గణపతి నాయుడు, మనోహర్ , అవిలాల సుధా, వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## బస్సు - కారు ఢీ

**ఒకరు మృతి**

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు సమీపంలోని పరమేశ్వర మంగళం. కేకేసి కాలేజీ సమీపంలో తిరుపతి చెన్నై జాతీయ రహదారిపై ఘోరంగా రోడ్డు ప్రమాదంలో బస్సు కారును ఢీకొనడంతో కారు డ్రైవర్ కి తల తెగి క్రిందపడి పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథలు మేరకు వివరాలు. తిరుపతి రూరల్ మండలంలోని పెరుమాలపల్లి కి చెందిన కేశవరెడ్డి 46. తండ్రి రామకృష్ణారెడ్డి. ఈయన వ్యాపారు నిమిత్తం తిరుపతి నుండి నగిరి వైపు వెళుతున్న సమయంలో పరమేశ్వర మంగళం కేకేసి కళాశాల సమీపంలో. నగిరి నుండి తిరుపతికి వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ఎదురుగా వచ్చి కారును ఢీకొనడంతో. కారు నడుపుతున్న కేశవరెడ్డి తల తెగి కిందపడి పోయినాయి కారు నుజ్జు నుజ్జు అయ్యాయి వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి. కారును ఢీకొన్న బస్సును అదుపులోకి తీసుకున్నాడు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఏమి జరగలేదని వారిని వేరొక బస్సులో పంపడం జరిగింది. మృతి చెందిన మృతి దేహాన్ని పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గూడూరులో జోరు వర్షం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో గురువారం ఆకాశం మేఘావృతమైంది. ఆకాశంలో కారు మబ్బులు కమ్ముకున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వారం రోజులుగా ఆకాశంలో మేఘాలు దోబూచులాడడం, మళ్లీ ఎండ రావడం పరిపాటిగా మారింది. ఆకాశంలో మేఘాలు దట్టంగా అలుముకున్నా వర్షం పడదనుకుని ప్రజలు భావించారు. అయితే ఒక్కసారిగా జోరు వర్షం కురిసింది. ఎమ్మెల్యే విలేకరుల సమావేశం సైతం వర్షంతో అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ వర్షంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రైతన్నలు దుక్కిదున్నేందుకు నేల సిద్ధమైంది. దీంతో రైతాంగం ఆనందానికి హద్దుల్లేవు. మొత్తానికి వర్షంతో వాతావరణం చల్లబడింది.

## సునీల్ కుమార్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

----- మాజీ ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే ధ్వజం -----

విశాలాంధ్ర - గూడూరు : వైకాపా సహాయంతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి ఆ పార్టీ నారకులను కుక్కలు అని విమర్శించడం దారుణమని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. గురువారం గూడూరు సొసైటీలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదరణతో పాలిస్తున్న వైకాపాను విమర్శించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు స్వంతగా పోటీ చేసి ఒక్క ఎన్నికల్లో అయినా పోటీ చేసి గెలిచాడా అని సవాల్ విసిరారు. కండిషన్ బెయిల్ పై వచ్చి నిజాయతీ చూసి బెయిల్ వచ్చిందని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. అనారోగ్యంతో బెయిల్ పై వచ్చి ప్రగల్బాలు పలకడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన నీతిమంతుడైతే హైకోర్టు, సుప్రీం కోర్టులు ఎందుకు తిరస్కరిస్తాయన్నారు. డొళ్ళ కంపెనీలతో చేసిన మోసం తేట తెల్లంగా బయటపడిందన్నారు. తెలుగుదేశం నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. ఒక్కసారి మాజీ ఎమ్మెల్యే అద్దంలో ముఖం చూసుకోవాలన్నారు. వైకాపాలో ఉన్నపుడు ఎలా ఉన్నాడో గుర్తు తెచ్చుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సునీల్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. సంస్కార హీనమైన వ్యాఖ్యలు తగదన్నారు. చంద్రబాబు ఉచ్చులో పడి రాజకీయ భవిష్యత్ నాశనం చేసుకున్నావ న్నారు. నీది మూర?త్వం, జంతువులు అయితేనే జంతువులు అంటారన్నారు. అడిగే వారికి, చెప్పే వారికీ సిగ్గు లేదన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన పార్టీని దూషించడం తల్లిని విమర్శించినట్లేనన్నారు. అంతకు ముందు నువ్వెంటో నిన్ను నీవు అద్దం లో చూసుకుని ప్రశ్నించుకో అని సలహా ఇచ్చారు. అభివృద్ధి కోసమని తెదేపాలోకి వెళ్లి ఒక్క అభివృద్ధి పనికూడా సాధించలేక పోయావని మాజీ ఎమ్మెల్యేను ఎద్దేవా చేశారు. తప్పుడు కేసులతో అనేక మందిని వేధించారన్నారు. రౌడీ రాజ్యం నడిపేందుకు ప్రయత్నిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. క్షమాపణ చెప్పే వరకూ ఊరుకునేది లేదన్నారు. 75ఏళ్లలో ఎన్నడూ లేని అభివృద్ధిని గూడూరు పట్టణంలో చేసి చూపించిన ఘనత వైసీపీదేనన్నారు. రెండు సార్లు ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం బాధాకరమన్నారు. వైకాపా వారిని ఏమైనా అంటే ఊరుకునేది లేదన్నారు. 46 వేల ఓట్లతో మెజారిటీ ఇచ్చి నీ పైన వ్యతిరేకతతో నన్ను గూడూరు ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. పనికిమాలిన తెలుగుదేశం పార్టీ వారు నాకు 100 కోట్లు ఆఫర్ చేసి పార్టీ మారమంటే తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేయనని లోకేష్ సమక్షంలోనే చెప్పానని గుర్తుచేశారు. రెండు సార్లు ఓడిన జనసేన నాయకుడితో జతకట్టి ఏం చేస్తారన్నారు. బయటికి రాలేమని భయంతోనే అనారోగ్య కారణాలతో చంద్రబాబు బెయిల్ పొందాడన్నారు. వైకాపాపై ఉంచిన విశ్వాసాన్ని, ప్రజాబలాన్ని కాపాడుకుంటామన్నారు. నాదృష్టిలో సునీల్ ను రాజకీయ నాయకుడుగా పరిగణించడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే విర్రవీగిపోతున్నాడన్నారు. గూడూరు ప్రశాంతతను చెడగొడతామంటే చూస్తూ ఊరుకునే వారెవ్వరూ లేరన్నారు. నీవు వైకాపా పంచన ఉండి రాజకీయ లబ్ది పొందిన రోజులు మరిచావా?కష్ట పడిన నాయకుల కష్టాన్ని మరచి జగన్ కు మాయ మాటలు చెప్పి నమ్మించి వైకాపాను మోసం చేశావని మాజీ ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, నాయకులు బత్తిని విజయకుమార్, అజీజ్ ఖాన్, మహేందర్, నరసయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బట్టా గోపీ యాదవ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగులను మోసం చేసి మనుగడ సాధించలేరు: టీడీపీ

విశాలాంధ్ర - గూడూరు : బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించదని గూడూరు టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలని ప్రభుత్వ సాయంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించిందన్నారు. అయితే ప్రజలు నిజాన్ని తెలుసుకుని బెయిల్ పై విడుదలైన చంద్రబాబు నాయుడుకి అఖండ స్వాగతం పలికారన్నారు. దీంతో వైసిపి కనుమరుగవడం ఖాయమని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో లిక్కర్ పాలసీకి సంబంధించి తీసుకున్న జీఓలో అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ మరొక తప్పుడు కేసు పెట్టేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏదేమైనా న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. వైసిపి ఎన్నో ఆరోపణలు చేసి చంద్రబాబుని జైల్లో వేస్తే ఆయన బెయిల్ పై బయటకు వస్తే ప్రజలు ఆదరించిన విధానాన్ని బట్టి ప్రజలకు వైసీపీ కుట్రలు తెలిసిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచురామయ్య, ఇజ్రాయిల్ కుమార్, శ్రావణి, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ

విశాలాంధ్ర -తిరుపతి : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టో ,భవిష్యత్తుకి గ్యారంటీలో ముఖ్యంగా పొందుపరిచిన మేనిఫెస్టో గురించి తిరుపతి మాజీ శాసనసభ్యులు మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఈరోజు 39 వ డివిజన్ చెన్నారెడ్డి నందు చేయండి జరిగినది. ఇందులో భాగంగా సుగుణమ్మ గారు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ గారు మాట్లాడుతూ .... చంద్రబాబునాయుడు అధికారం లో వచ్చిన వెంటనే మే చేతిలో ఉన్న బాండ్ ప్రకారం అన్ని కూడా నెరవేరుస్తారు. మరి ఇప్పుడు ఇస్తున్నారు అంటే అవి అన్ని ఎలా వసస్తున్నాయో మీరే చుడండి. ఒక సంవత్సరం ఇచ్చి మరి మిగతా రోజు ఇవ్వకుండా ఆపివేయడం జరిగినది. మహిళలు ఒక్కసారి అలోచించి ఓటు వేస్తె చాలు ఈ వై సి పి కొట్టుకుపోతుంది అని తెలుపుతూ మేనిఫెస్టో గురించి వివరించారు. 1.తల్లికి వందనం - ఒక్కో విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు.. 2.ఆడబిడ్డ నిధి - ఒక్కో స్త్రీ కి నెలకు 1500 రూపాయలు 3. దీపం పథకం - ప్రతీ కుటుంబానికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు 4. ఉచిత బస్సు ప్రయాణం - జిల్లా పరిధిలో మహిళ లకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పుష్పావతి, యూనిట్ ఇంచార్జి కే. వి. రమణ,రాష్ట్ర జిల్లా కార్పొరేటర్ వార్డ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, రాధిక, భాస్కర్, లక్ష్మి, జయప్రకాశ్, రేవతి మరియు వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

## మాన్యావర్‌కు అంబాసిడర్‌గా రామ్‌చరణ్



విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : భారతదేశంలో పురుషుల ఫ్యాషన్ సెలబ్రేషన్ వేరే బ్రాండ్ అనగానే అందరికి గుర్తుకువచ్చే అగ్రగామి బ్రాండ్ మాన్యావర్. అలాంటి ఈ బ్రాండ్ ఇప్పుడు తమ బ్రాండ్ అంబాసిడర్ గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రకటించింది. ఇది పెళ్లిళ్లు మరియు పండుగల సీజన్. ఈ సీజన్ లో తమ ఉత్పత్తులను మరింత మందికి చేరవేసేందుకు టైయారహెూకారైయే అనే కొత్త క్యాంపెయిన్ ను మాన్యావర్ మొదలుపె ట్టింది. ఈ సందర్భంగా వేదాంత్ ఫ్యాషన్స్ లిమిటెడ్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ వేదాంత్ మోడీ మాట్లాడుతూ రామ్ చరణ్‌ను మాన్యావర్ కుటుంబానికి స్వాగతించడం మాకు గౌరవంగా ఉంది. భారతదేశ ప్రేక్షకుల్లో ఆయనకున్న క్రేజ్, చరిష్మా, ఆకర్షణ, గ్లోబల్ అప్పీల్ మాన్యావర్ డ్రెస్సింగ్ దృష్టితో సంపూర్ణంగా సరిపోతాయి అన్నారు. మాన్యా వర్ లో మీకు నచ్చే మీకు నప్పే ది బెస్ట్ డ్రెస్సెస్ అందుబాటులో ఉంటాయి. అన్నింటికి మించి పెళ్లిళ్లు, పండుగ లకు ధరించేందుకు ఇక్కడ ఉత్తమమైన దుస్తులు లభిస్తాయన్నారు. నిపుణులైన హస్తకళ, రూపకల్పనకు అధు నాతన ఎంబ్రాయిడరీ వర్క్‌తో, మాన్యావర్ మీ స్టైల్ సింబల్ ను పెంచుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వేదాం త్ ఫ్యాషన్స్ మోహే ద్వారా మహిళలకు వివాహ, లెంగ్త్ దుస్తులను కూడా అందిస్తోంది. మొత్తం కుటుంబానికి కావాల్సిన దుస్తుల్ని అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆక్టోపస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహణ

విశాలాంధ్ర - తిరుపతి: ఆక్టోపస్ అడిషనల్ డిజిపి ఆపరేషన్ ఆర్.కె.మీనన్ ఐపీఎస్., ఆక్టోపస్ డీఐజీ రాజశేఖర్ బాబు ఐపీఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఐడిఈఎస్., టిటిడి సివిఎస్ఓ నరసింహ కిషోర్ ఐపీఎస్., వారి ఉత్తర్వుల మేరకు ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ నాగేష్ బాబు, ఆక్టోపస్ డిఎస్పిగణేష్ బాబుల ఆధ్వర్యంలో యాత్రికుల ప్రముఖ వసతి సముదాయం అయిన విష్ణు నివాసం నందు మాక్ డ్రిల్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.మంగళవారం సాయంత్రం నుం డి బుధవారం తెల్లవారుజామున 2:30 గంటల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెర్రరిస్టుల విద్రోహ చర్యలను అణిచివేయడంలో అత్యున్నత యుద్ధ నైపుణ్యం కలిగిన నిష్ణాతులైన ఆక్టోపస్ కమాండోలు, జిల్లా పోలీస్ యంత్రాంగం అయిన స్పెషల్ పార్టీ పోలీసులు సమిష్టిగా రివ్యూ మాక్ డ్రిల్ ను నిర్వహించారు.దేశ అంతర్గత అసాంఘిక శక్తులు ఎవరైనా తిరుపతి రైల్వే స్టేషన్ కు అతి సమీపంలో ఉన్నటువంటి శ్రీ విష్ణు నివాసమును టార్గెట్ గా చేసుకుంటే ఆసంఘ విద్రోహ శక్తులను ఏ విధంగా మట్టు పెట్టాలో రివ్యూ మాక్ డ్రిల్ నిర్వహించి జిల్లా యంత్రాంగంలో ఉన్నటువంటి స్థానిక పోలీసులు, ఫైర్, మెడికల్, రెవెన్యూ సిబ్బంది ఏ విధంగా వ్యవహ రించి సమిష్టిగా టెర్రరిస్టులను మట్టుబెట్టాలో ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ నాగేష్ బాబు ఆధ్వర్యంలో ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించి అన్ని శాఖల అధికా రులకు తెలియజేశారు.ఈ ఆపరేషన్ లో తిరుపతి డిఎస్పి సురేంద్ర రెడ్డి, ఈస్ట్ సీఐ మహేశ్వరరెడ్డి, ఎస్బి ఎస్ఐ చంద్రశేఖర్, తిరుపతి స్పెషల్ పార్టీ పోలీసులు, స్నైపర్ డాగ్ తో కూడిన బీడీ టీం, స్థానిక పోలీసులు, టిటిడి విజిలెన్స్ పోలీసులు, రెవెన్యూ, ఫైర్, మెడికల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగపట్ల చెరువు వద్ద ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. స్థానికులు గుర్తించి చంద్రగిరి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు 65-70 సంవత్సరాల వయస్సు కలిగి గుర్తుపట్టలేని విధంగా కుళ్ళిపోయింది. పోలీసులు మృతదేహాన్ని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా గుర్తుపట్టిన యెడల చంద్రగిరి పోలీసులను సంప్రదించాలంటూ పోలీసుల ప్రకటనలో తెలిపారు.

## ఓటర్లపై 6 ఫామ్ బిఎల్ఓకే అవగాహన సదస్సు ఏర్పాటు

---- పుత్తూరు కమిషనర్ కే.ఎల్ .వి. రెడ్డి ----

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పురపాలక సంఘం మరియు పుత్తూరు రూరల్‌లు మరియు రేషియో మరియు జండర్ రేషియో పై వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగినది స్పెషల్ సమ్మరీ రివిజను 2024 ప్రకారం బిఎల్ఓ లు డోర్ టు డోర్ సర్వే చేయాలని అలాగే అందరు బిఎల్వోలు మీటింగ్ కు హాజరు కావాలి, హాజరు కానీ వారిపై చర్యలు ఉంటాయని కమిషనర్ తెలియజేశారు.అందరు బిఎల్వోలు ఫారం- 6, 6ఏ ,7, 8 మరియు 8ఏ ల పై అవగాహన కలిగి ఉండాలని కమిషనర్ కేఎల్ వి రెడ్డి సూచించారు మరియు ఆ ఫారం లను ఏ సందర్భాలలో వినియోగించాలని తెలియజేశారు. స్పెషల్ క్యాంపెయిన్ డే ఉన్నప్పుడు ఫారం 6 లో 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారు కొత్త ఓటరుకి అర్హులు అవుతారని వారి నుండి సంబంధిత ఫారాలను తీసుకోవాలని చెప్పారు ఫారం 6-!ఏ లో ఈ ప్రదేశానికి సంబంధించిన ఓటర్లు విదేశాల్లో ఉంటూ పాస్పోర్ట్ మరియు వీసా ఆధారాలతో నమోదు చేయొచ్చని.ఫారం 7 లో చనిపోయిన ఓటర్లు, పెళ్లి అయ్యి గ్రామాన్ని వదిలి వెళ్ళిన వాళ్ళు మరియు శాశ్వతంగా మరోచోటికి వెళ్లిపోయిన వారిని చూపాలని ఫారం 8 లో ఓటర్ పేర్లు గాని అడ్రస్ గాని కరెక్షన్ చేయుట కొరకు ఓటర్ కి వివరించి వారి చేత ఆ ఫారం నందు సంతకాలు పెట్టించుకోవాలని కమిషనర్ బిఎల్ వరకు వివరంగా తెలియజేశారు జెండర్ రేషియో మరియు ఈపీ రేషియో పర్సంటేజ్ ను సమగ్రంగా ఉండాల చూసుకోవాలని కమిషనర్ తెలిపారు పురుషులు, మహిళలు మరియు ట్రాడ్ జెండర్ వివరాలతో అవగాహన కలిగి ఉండాలని బిఎల్ వరకు సూచించారు బిఎల్వోలు వాళ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న వి వి ఐ పి మరియు విఐపి, ప్రజా ప్రతినిధులు, అనధికారులు ఓటర్ జాబితాలో ఉన్నారా లేదా అని పరిశీలించుకోవాలని కమిషనర్ ఆదేశించారు జీరో డోర్ నెంబర్లు విషయమై పుత్తూరు మండలముకు సంబంధించి ఫారం 8 ల ద్వారా డోర్ నెంబర్లు ఓటరు లిస్టుకు చేర్చాలని సూచించారు అదేవిధంగా 100 సంవత్సరాలు దాటిన ఓటర్లను పరిశీలించి, వారి వయసు నిర్ధారించుకుని అవసరమైతే వారి వయసును సరిచేయుటకు ఫారం 8 ను నమోదుచేయాలి రూఫ్ లెస్ ఓటర్లను గుర్తించి వారికి సంబంధించి ప్రస్తుతము జరుగుతున్న జగనన్న సురక్ష నందు వారికి రైస్ కార్డు/ ఆధార్ లను మంజూరుచేసి, వారికి కూడా ఓటు నమోదుచేయుటకు సరియగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ నుంచి వచ్చిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ వారు అమలు చేయాల్సి ఉంటుందని అందుకు ఎఇఆర్ఓ లు తెలిపిన విధంగాబిఎల్ఓలు నడుచుకోవాలని కమిషనర్ తెలిపారు డోర్ టు డోర్ సర్వే చేసి ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్ అవకతవకలను సరి చేసే అవకాశం ఉన్నదని ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా బి ఎల్ వోలు పనిచేయాలని కమిషనర్ మరియు డిటి ఆదేశించారు ఎలక్షన్స్ సమయానికి ఎటువంటి అవకతవకలు ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత బిఎల్ ఓ లదని కమిషనర్ తెలిపారు ఈ సమావేశంలో కమిషనర్ పుత్తూరు వారు పుత్తూరువారు సూపర్వైజర్లు, రాజకీయ పార్టీ ల ప్రతినిధులులు బిఎల్ఓ అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటిపై దాడి

**ఫ్లెక్సీలు, టేబుల్స్ ధ్వంసం**

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం సొసైటీలోని ఎమ్మెల్యే ఇంటిపై బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జొరబడ్డారు. ఇంటి ఆవరణంలోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఇంటి బయట ఉన్న నాలుగు ఫ్లెక్సీలను చింపివేశారు. వరండాలో టేబుల్, ఫ్యాన్ పగులగొడుతున్న శబ్దం రావడంతో అక్కడ పనిచేసే మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో గుర్తు తెలియని దుండగుడు పరారయ్యాడు. ఎమ్మెల్యే ఇంట్లో లేని సమయంలో ఈ దాడి చోటుచేసుకోవడం గమనార్హం. ఎమ్మెల్యే ఈ విషయాన్ని డుఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వన్ టౌన్ పోలీసుల విచారణలో ఆ ప్రాంతానికి చెందిన ఒక మతి స్థిమితం లేని వ్యక్తి పూటుగా మద్యం సేవించి ఈ దాడికి పాల్పడినట్లు తెలిసింది.

## ద్విచక్ర వాహనాలు ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి

---- మరొకరికి ఇద్దరికీ గాయాలు ----

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో కిందపడిన వ్యక్తి ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికుల కథలు మేరకు వివరాలు ఇలా నారాయణవరం మండలం బ్రాహ్మణ తాంగెల్ గ్రామానికి చెందిన గణపతి 24. సంవత్సరాలు. చిన్నపిల్లలు ఒక కుమారుడు ఒక కుమార్తె కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోవడంతో మేము ఎలా బ్రతకాలని కన్నీరు మున్నీరుగా చెందుతున్న కుటుంబ సభ్యులు పుత్తూరు మండలం తాయి మంబాపురం. గ్రామానికి చెందిన. కే వెంకటస్వామి 28. వీరిద్దరూ విద్యుత్ శాఖ లో కాంట్రాక్టర్ కార్మికుడిగా పనిచేస్తూ పని నిమిత్తం సబ్స్టేషన్ నుండి పుత్తూరు ఎదురుగా. మరో ద్విచక్ర వాహనం రాజీవ్ నగర్ చెందిన సి గురవయ్య మోటార్ సైకిల్ పై వస్తున్నాడంతో ఎదురెదురుగా ఢీకొనడంతో ఎడమవైపు ఒకరు కుడివైపు మరొకరు పడిపోవడంతో అదే సమయం ట్రాక్టర్ వచ్చి గణపతి నీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మరోవైపు పడిపోయిన వెంకటస్వామి తీవ్రంగా రెండు కాళ్లకు తీవ్రంగా గాయాలు కావడంతో గాయపడిన మరో ద్విచక్ర వాహనం దారుడు శ్రీ గురవయ్య కు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించా. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతి సందర్శించి. మృతి దేహాన్ని పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. తీవ్రంగా గాయాలు గురైన ఇద్దరి వ్యక్తులను మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. ఎస్సై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనదారుడుని ఢీకొన్న కారు

విశాలాంధ్ర-గుడిపాల : నేషనల్ హైవే చెన్నై టు బెంగళూరు మార్గమ ధ్యంలో గుడిపాల మండలం వద్ద ఓరియన్ ఫ్యాక్టరీ సమీపంలో గుర్తుతెలియని కారు ఢీకొని బెంగళూరుకు చెందిన మహదేవన్ (28) తీవ్రంగా గాయపడ్డాడు కుడి కాలు తొడ ఎముక పాదం ఫ్రాక్చర్ కావ డంతో స్థానికులు 108 వాహనం ద్వారా రత్నగిరి సిఎంసి క్యాంపస్ కి వైద్య నిమిత్తం తరలించారు, స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శెట్టిపల్లి భూముల పరిష్కారం ఒక చరిత్ర

**టిటిడి చైర్మన్ మరియు స్థానిక శాసన సభ్యులు భూమన కరుణాకర రెడ్డి**

విశాలాంధ్ర -తిరుపతి : ఈ నాలుగున్నర సంవత్సరాల శాసనసభ్యునిగా నాకు అత్యంత సంతృప్తినిస్తున్నటువంటి పరిష్కారం ఏదైనా ఉంది అంటే అది శెట్టిపల్లి గ్రామ సమస్య పరిశ్కారమేనని అన్నారు. ఎంతో కాలంగా నాకు తెలిసినటువంటి సమస్య గతంలో ప్రియతమ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు ఉండగా ఆఖరి రోజులలో ఆయన దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాకుండా ఏడు దశాబ్దాలకు పైగా నిలిచిపోయినటువంటి సమస్య అని అన్నారు. సమస్య ను తెలిపినప్పటి నుండి ఎంతో పట్టుదలతో పరిష్కారం చూపిన కలెక్టర్ వెంకటరమణారెడ్డికి, జేసి బాలాజీకి తాసిల్దార్ రమణకి డిటి అశోక్‌కి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులలో చిత్త శుద్ధి ఉంటే ఎంత గొప్పగా ఉంటుంది అనటానికి ఈ శెట్టిపల్లి పరిష్కారం ఒక కారణం , ఒక ల్యాండ్ మార్క్ అని గర్వంగా చెప్పగలను. కలెక్టర్‌కి సమస్య తెలిపితే పని కల్పించండి పరిష్కరంలోనే తృప్తిని ఇస్తున్నది అని ఒక మాట అన్నారు. పని చేయించడానికి మీలాంటి వాళ్ళు ఉంటే పనిచేయటం మాకెంతో ఆనందంగా ఉంటుంది అన్నారు. నాకంటే కూడా 100 రెట్లు ఎక్కువ పని చేసిన వాడు నా కొడుకు అని కాదు కానీ ఈ సందర్భంగా అభినయ్ ను అభినందించకుండా ఉండలేను. ఈ సమస్య పరిష్కారంలో రాజకీయంగా మేము ఒక్క నయా పైసా కూడా ఏ ఒక్కరి దగ్గర కూడా తీసుకున్న ప్రసక్తి లేనేలేదు, ఆ దేవదేవుని పాదాల మీద ప్రమాణం చేసి చెబుతున్న ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. దీనికంతటికి వెనుక ఉన్నటువంటి ప్రధాన శక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్ప మరొకరు కాదని, ఆయన దృష్టికి నేను మొట్టమొదట తీసుకువెళ్లినప్పుడు సీఎం కలెక్టర్‌కి చెప్పటం వెంటనే జేసీ ఎమ్మార్వో అశోక్ కు వీళ్ళందరి కృషిని ఎంత చెప్పినా కూడా తక్కువే అని అన్నారు. ఈ రోజున వరదరాజనగర్, రాఘవేందర్ నగర్, గాలిగోపుర మఠం సంబంధించినటువంటి పొలాలన్ని కూడా పరిష్కరించే దిశగా జగనన్న ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. తిరుపతి నగరం ఈ రాష్ట్రంలోనే అత్యంత గొప్పగా అభివృద్ధికి పరుగులు తీస్తున్నటు వంటి నగరం తిరుపతికి వచ్చిన ప్రతి యాత్రికుడు మేం చూసినటువంటి తిరుపతి కాదు ఇప్పుడు వున్నదని అభినందనలు అందజేస్తున్నారు. 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేసి ఒక కొత్త తిరుపతినే నిర్మించగలుగుతున్నాము అంటే దానికి కారణం జగనన్న ఇస్తున్నచేయూత, నియోజక వర్గ ప్రజలకు ఇప్పటివరకు పథకాల ద్వారా రూ. 2,100 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాలకు జమ అయిందని, ట్రాఫిక్ సమస్య లేకుండా ఫ్రీ లెఫ్ట్ వంటివి చేయగాలుగుతున్నమంటే స్వార్థ చింతన లేనటువంటి అధికారుల యొక్క నిబద్ధత కారణం, మీ పని తీరుకు అభినందిస్తూ ధన్యవాదాలు అన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ .సంతోషం ఎప్పుడు కలుగుతుందంటే పరిష్కారం కాని పెద్ద సమస్య ఏదైనా తీర్చినప్పుడు అదే నేడు సాకారం అయిందని అన్నారు. కొత్త జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఎమ్మెల్యే గారు కలిసినప్పుడల్లా ఈ టౌన్ లో ఉన్నటువంటి గత 75 సంవత్సరాలు పరిష్కారం కాని సమస్యలు తెలిపేవారని అన్నారు. తిరుపతి జిల్లా ఏర్పాటు కలెక్టరేట్ కూడా తిరుపతికి రావడంతో మన ఎమ్మెల్యే గారు, డిప్యూటి మేయర్ అభినయ తరచూ పరిష్కారం చూపాలని కోరడం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ఈ విధంగా రకరకాలుగా ఇంత గొప్ప కార్యక్రమంలో మేము భాగస్వాములు అయినందుకు, భాగస్వాములు చేసినం దుకు ముఖ్యంగా మన ఎమ్మెల్యేకి అదేవిధంగా అభినయ్‌కి , మీ అందరికీ ధన్యవాదాలు అన్నారు. నేడే పరిష్కారం చూపిన ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఎమ్మెల్యే , అభినయ చెప్పడం వల్ల ఇక్కడే కౌంటర్ లు కూడా ఏర్పాటు ప్రొసీడింగ్స్ అన్ని కూడా ఇవ్వడం జరిగు తుందని అన్నారు. జాయింట్ కలెక్టర్ డి కే బాలాజీ మాట్లాడుతూ ..తిరుపతి జిల్లా ఏర్పడిన కొత్తగా ఏర్పాటు అయిన రెండవరోజే తిరు పతి శాసన సభ్యులు శెట్టిపల్లి సమస్య గురించి చెప్పడం జరిగిందని, ఇదేంటిది మనకు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా సెటిల్మెంట్ ఆపరేషన్ ఎప్పుడెప్పుడు జరిగిపోయిన ఈ ఒక్క శెట్టిపల్లి ఎందుకు ఇలా ఉంది అనుకొని వెంటనే గ్రామంలో పర్యటించడం జరిగిందని అన్నారు. రకరకాల సమస్యలు వచ్చాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మీటింగ్ లు ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకొని వీలైనంతవరకు అందరూ కూడా ఒక సంకల్పంతో కృషి చేశారని అన్నారు. ఇది పెద్ద సమస్యని కానీ వాస్తవంగా చెప్పాలి అంటే ఈ నిర్ణయం తీసుకొని ముందుకెళ్లడం కాదు ఎందుకంటే దీంట్లో రకరకాల ఇష్యూస్ వస్తాయి, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి చిక్కులు ఉన్నాయి అని వివరించారు. సాగుభూముల్లో 348 రైతులలో 248 మందికి, ఇళ్ళ స్థలాల్లో 2448 మందికి గానూ 1396 మందికి నేటికి పరిష్కారం చూపాం, త్వరలో మిగిలినవి పూర్తిచేస్తాం అన్నారు. గత 75 సంవత్సరాలుగా పరిష్కారం కాని ఇలాంటి కార్యక్రమం ఎప్పుడూ జరగలేదని, ఇది మీకు ఒక పండగలాటింది అన్నారు. నగర మేయర్ శిరీష మాట్లాడుతూ ..ఇది చారిత్రాత్మకమైన రోజు గత మూడున్నర సంవత్సరాలుగా భూమన సర్ కుటుంబంతో పనిచేస్తున్నాను, మనందరికీ తెలుసు తిరుపతి కార్పొరేషన్ తరపున తిరుపతి ఏ విధంగా అభివృద్ధి చెందింది నాలుగున్నర సంవత్సరంలో మీరందరూ కూడా చూశారు, ఒక రోడ్లే కాదు, నీటి సమస్య లేదు, ఆరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లను తిరుపతి శాసనసభ్యులు ప్రారంభించడం జరిగింది. ఈ రోజు ఒక గొప్ప కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా ఒక జటిలమైన సమస్యగా మిగిలిపోయిన శెట్టిపల్లి భూ సమస్యని తీర్చడానికి ముఖ్య కారకులైన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాలగా వున్న ఈ సమస్య శెట్టిపల్లి లో నలుగుతూనే ఉంది, శెట్టిపల్లి గ్రామస్తులు ఈమధ్య మీడియా వారితో మాట్లాడుతూ మాతాతలు పోరాడినారు, మా తండ్రులు పోరాడినారు, మేం పోరాడినాము, మా తర్వాత మా బిడ్డలు కూడా పోరాడుతున్నారు, ఈ సమస్య ఎప్పటికీ పరిష్కారం అవుతుంది మేము చెప్పలేకపోతున్నాం అన్నారు. కానీ ఈరోజు ఈ సమస్య ను పరిష్కరించినటువంటి ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్న విషయాన్ని నేను గర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. గత ఎన్నికల్లో తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కరుణాకర్ రెడ్డి నిలబడినప్పుడు శెట్టిపల్లి భూ సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన వాగ్దానం చేసినట్టుగానే ఈ సమస్యను పరిష్కరించడం జరిగింది అన్నారు. తిరుపతి నగరంతో కనెక్ట్ అయ్యే విధంగా మాస్టర్ ప్లాన్ రోడ్లను కూడా త్వరలో నిర్మించబోతున్నాం ఇందులో ప్రధానమైనది మంగళం ఆర్టీవో ఆఫీస్ నుంచి శెట్టిపల్లి రైల్వే గేటు వరకు మూడు నెలల్లో పూర్తిచేస్తాం, ఐ టి కేంద్రంగా అభివృద్ధి కానున్నది, తెలుగు గంగ నీరు అందిచే పనులు జరుగుతున్నాయని అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు.

## గణనాధుని సేవలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనం ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధాలశాఖ, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కానిపాకం విచ్చేశారు. వీరికి ఆలయ ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో ఎస్. వి .కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం సిడిపిఓ తీరు మార్చుకోవాలి

● ఏఐటియుసి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: కుప్పంలో అంగన్వాడీలపై సిడిపిఓ అధికారి వైయస్సార్సీపి అధికార పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ రాజకీయ నాయకులు చెప్పే విధంగా అంగన్వాడీ కార్యకర్తల పైన వేధింపులు చేస్తూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నరని ఏఐటీయూసీ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు తీవ్రంగా విమర్శించారు. అసలు కుప్పం సిడిపిఓ ప్రభుత్వ అధికార లేక వైయస్సార్ సిపి పార్టీ కార్యకర్తల అని ప్రశ్నించారు? అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వానికి గుర్తింపు తెచ్చే విధంగా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించడానికి చొరవ చూపక పోగా ఏదో ఒక సాకుతో వేధించడం శోచనీయమన్నారు. కుప్పం పరిధిలో ఇద్దరు అంగన్వాడి కార్యకర్తలను తొలగించడమే కాకుండా 60 మంది అంగన్వాడి కార్యకర్తలకు వారం రోజుల వేతనాలు కోత కోసి వారి కడుపు కొట్టడం ఎంతవరకు సమంజ సంమన్నారు అంగనవాడి కార్యకర్తల పట్ల అధికారి యొక్క ప్రవర్తన పై జిల్లా కలెక్టర్ కుజిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారులకు అంగన్వాడి వర్కర్లు తెలియజేసిన కుప్పం సిడిపిఓ అధికారిలో ఎలాంటి మార్పు లేకపోవడం దారుణంఅన్నారు. కుప్పం సి డి ఓ పి అధికారి టెర్మినేషన్ చేసిన అంగన్వాడి వర్కులను విధుల్లోకి తీసుకోవాలని, అధికార పార్టీ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలవొగ్గి తొత్తులుగా ఉంటూ అంగన్వాడీ కార్యకర్తలపై వేధింపులను మానుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వి.సి .గోపీనాథ్, దాసరి చంద్ర , కే.మణి లు పాల్గొన్నారు.

## నేడు గంగవరంలో జగనన్నకు చెబుదాం

**విశాలాంధ్ర - చిత్తూరు:** జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాసంలో ప్రతి బుధవారం, శుక్రవారం ఒక్కొక్క మండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు ఖచ్చితంగా పాల్గొన్నాలని, ఈ కార్యక్రమ నిర్వహణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు మొదలు ప్రత్యేక అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు వరకు సంబంధిత మండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగస్వాములు కావడం ద్వారా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన గంగవరంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దూరం

---- జిల్లా ఇమ్యూనిజెషన్ అధికారి డాక్టర్ రవిరాజు ----

విశాలాంధ్ర - కార్వేటినగరం:పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దూరమవుతుందని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని సురేంద్రనగరం. దళితవాడ, ఏఎ డబ్ల్యూ, సురేంద్రనగరం గ్రామాల్లో పరిసరాలపరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యూనిజేషన్ అదికారి మాట్లాడుతూ గ్రామ వీధుల్లో వర్షపు నీరు నిల్వలు లేకుండా చూడాలన్నారు. అలాగే వ్యర్థాలు ఇంటి ఆవరణంలో లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారంలో ఒక్కరోజు డ్రైడే పాటించి నీరు నిల్వలున్న పాత్రలను కడిగి ఎండ బెట్టాలని తెలిపారు. కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ బాటిళ్లు, టైయర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ చేరడం వల్ల లార్వాలు, దోమలు నివాశాలకు నిలయంగా మారి డెంగ్యూ, మలే రియా, డైయోరియా, చికెన్గున్యా వంటి ప్రాణాంతకమైన జ్వరాలు సోకే అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి వారం పరిశుభ్రత లేని ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చల్లి, పరిశుభ్రతను మెరుగు పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పరిశుభ్రత లోపించిన ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లి పరిసరాలను మొరుగు పరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది సురేంద్ర నగరంలో పారిశుద్యం లోపించిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి పారిశుద్యాన్ని మెరుగు చేస్తున్న జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు పలువురు పాల్గొన్నారు.

## గంగాధర నెల్లూరు ఇంచార్జ్ ఎంపీడీవోగా సుధాకర్

**విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు :** గంగాధర నెల్లూరు మండల ఇన్చార్జి ఎంపీడీవోగా సుదాకర్ ను జిల్లా అధికారులు నియమించారు. ఈ కార్యాలయంలోని ఆయన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) విధులు నిర్వహిస్తుండగా, ఇన్చార్జ్ ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించారు .ఇంతకుముందు ఇక్కడ ఎంపీడీవో గా పనిచేస్తున్న బి .శ్రీదేవి డి ఎల్ డి ఓ గా పదోన్నతి పై వెళ్లిన విషయం తెలిసిందే.

## హస్తవ్యస్తమైన నేషనల్ హైవేని పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు టు వేలూరు మార్గమధ్యలో ఓరియన్ ఫ్యాక్టరీ దగ్గర నుండి తమిళనాడు సరిహద్దు ప్రాంతం వరకు 6 కిలోమీటర్ల దూరం రహదారి అంతా గుంతల మయం ప్రతిరోజు వాహనదారులు గుంతలలో పడి యాక్సిడెంట్లకు గురవుతున్నారు వాహనదారులు ప్రయాణికులు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేక వాహనదారులు అటువైపు ప్రయాణిం చడమే పాపంగా భావిస్తున్నారు, ఇకనైనా ఉన్నతాధికారులు రోడ్డు రవాణా సంస్థవారు ఈసమస్యనుపరిష్కరించవలసిందిగాకోరుచున్నారు.

# సామాజిక న్యాయం జగన్ కే సాధ్యం

### రాజకీయ సమానత్వాన్ని తెచ్చిన ఘనత జగన్ దే : చిత్తూరులో సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రులు

**విశాలాంధ్ర -చిత్తూరు:** సామాజిక న్యాయంతో పాటు, రాజకీయ సమాత్వాన్ని చాటి చెప్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చెప్పారు. గురువారం చిత్తూరులో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సుయాత్రను నిర్వహించారు. ఈ యాత్ర నగరంలోని కట్టమంచి నుంచి హై రోడ్డు మీదగా నాగయ్య కళాక్షేత్రం వరకు కొనసాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. పేదవారి తలరాతలను నవరత్నాలు మార్చాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ, బీసీలను రెండు వర్గాలుగా విభజించి నయవంచన చేశారన్నారు. ఎన్నికల సమ యంలో బీసీలను వాడుకుని అనంతరం వారిని విస్మరించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో సామాన్య ప్రజలకు ఒరిగిందంటూ ఏమి లేదని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన చంద్రబాబు నాయుడు జైలు పాలు అయితే దాన్ని టిడిపి శ్రేణులు విడ్డూరంగా మాట్లాడడం శోచనీయమన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన స్కాములతో జీవితాంతం జైలు ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఏదో ఒక విధంగా గెలవాలి ఉన్న లక్ష్యంతో పొత్తులకు సిద్ధమైందన్నారు. అయితే వైసిపి మాత్రం ప్రజల పొత్తుతోనే ఎన్నికల రంగంలోకి దిగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మంత్రి అంజద్ భాష మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో ఆర్థికంగా సామాజికంగా చైతన్యం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు గాని అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్య మం త్రి ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారన్నారు. పేదవారు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ కార్యక్ర మాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, పేదవారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో నాడు నేడు కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పా రు. రాష్ట్రంలో వినూత్న సంక్షేమ కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైసిపి అధికా రంలోకి రావడం ఖాయమని ధీ మా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,రోజా, ఎంపీలు రెడ్డప్ప చంద్రశేఖర్ ,మస్తాన్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్బి సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు శ్రీనివాసులు, వెంకటే గౌడ్, ఎమ్మెస్ బాబు, చిత్తూరు నగర మేయర్ అము దా, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు అధిక సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలమనేరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక

విశాలాంధ్ర - గంగవరం:పలమనేరు ప్రస్ క్లబ్ ఎన్నికలు గురువారం స్థానిక ఆర్జీఆర్టవర్లో ఎన్నికలు జరిగాయి .అధ్యక్షుడుగా బాలాజీ, ఉపాధ్యక్షులుగా డి.భాస్కర్ రెడ్డి,అశోక్ కుమార్లు,ప్రధాన కార్యదర్శి గా రెడ్డి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిలుగా చంద్రశేఖర్, పార్థసారథి, కోశాదికారిగా ఎల్. సుబ్రహ్మణ్యం, ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## ఓటర్ లిస్ట్ వర్క్ షాప్ నిర్వహించిన తాసిల్దార్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్టు పై గురువారం రోజున బి ఎల్ ఓ బి ఎల్ ఏ లకు మండల తాసిల్దార్ సీతారామ వర్క్ షాప్ నిర్వహించడం జరి గింది ఈ కార్యక్రమానికి వైసిపి టిడిపి జనసేన సిపిఐ సిపిఎం బిజెపి పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికలు రాష్ట్రంలో అతి దగ్గరలో జరగడం జరుగుతుందని తెలియజేశారు ఇప్పటినుండి ఓటర్ లిస్ట్ చేర్పులు తొలగింపులుపై అన్ని పార్టీలకు సంబంధించిన వారు దృష్టి సాధించాలని సూచించడం జరిగింది మరియు ముఖ్యంగా ఓటర్ లిస్టు తయారీలో ఎటువంటి పరిస్థితుల్లో కూడా వాలంటీర్లు ఇన్వాల్వ్ చేయకుండా బిఎల్వోలు బిఏలు జాగ్రత్త వహించాలని సూచించారు మండల అధికారులు ఎన్నికల నియమాలుకి సర్వం సిద్ధంగా ఉండాలని సూచించారు ఎలక్షన్ ఓటర్ లిస్టులో ఎలాంటి అవకాశాలు జరిగిన అటువంటి వారిపై చర్యలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి :** వైద్యాధికారి ఆధ్వర్యంలో పాతూరు నత్తం గ్రామము అంగన్వాడి సెంటర్ నందు గర్భవతులు బాలింత లకు పోషకాహారం పంపిణీ జరిగినది సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ గర్భవతులు ప్రతినెల డాక్టర్ పరీక్షలు చేయిం చుకొని పోషకాహారం తీసుకోవాలని ,గర్భస్థ పిండ లింగ నిర్ధా రణ చట్టరీత్యా నేరం అని తెలిపారు ప్రమాద లక్షణములు ఉన్న గర్భవతు లకు తగు సూచనలు ఇచ్చారు మరియు ఓ ఆర్ ఎస్, వ్యాధి నిరోధక టీకాలు, తల్లిపాలు కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత గురించి వివరి ంచారు స్కూల్ నందు పిల్లలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్స్ ,హ్యాండ్ వాష్ , వ్యక్తిగత శుభ్రత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం టీచర్లు అంగన్వాడి సిబ్బంది సి హెచ్ ఓ నిరూపమ ఏఎన్ఎంఅరబ్జాన్ ఆశాలు నాగవేణి రెడ్డమ్మ పాల్గొన్నారు.

## కమ్మవారి వైభవం అధ్యక్షుడిగా దీపక్ చౌదరి

**విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు:** గంగాధర నెల్లూరు నియోజక వర్గం కమ్మ వారి వైభవం అధ్యక్షుడుగా గంగాధర నెల్లూరు మండలం పెద్ద కాల్వ గ్రామానికి చెందిన దీపక్ చౌదరిని ఎన్నుకున్నట్లు కమ్మవారి వైభవం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్ వి సురేష్ చౌదరి గురువారం నియమించినట్లు తెలిపారు. దీపక్ చౌదరి మాట్లాడుతూ తనకు ఈ పదవిని ఇచ్చిన జాతీయ రాష్ట్ర వైభవం కమ్మ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పదవిని నా వంతు కృషిగా కమ్మవారి వైభవం ప్రతిష్టను కాపాడుతానని కమ్మ సామాజిక వర్గాన్ని ఒక తాటిపైకి తీసుకువస్త అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేసి కమ్మవారి వైభవం ప్రతిష్టతను కాపాడుతానని దీపక్ చౌదరి తెలిపారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని మండల పరిధిలోని ఆర్కే బీబీపేట గ్రామ కూడలి వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జీడి నెల్లూరు జనసేన ఇన్చార్జ్ పొన్నా యుగంధర్ మొదటిగా గ్రామీణ ప్రాంతం నుంచి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆర్కే వీబి పేట గ్రామం నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం అఖిల పక్షం నాయకులు వారి పార్టీల నుంచి మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి రెడ్డి, హేమంత్ రెడ్డి రాము, చంగల్ రాయులు, హేమాద్రి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు శోభన్ బాబు, రాఘవవెంకటేష్,తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.7 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

--- ఎంపీపీ లతబాలాజీ ---



విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం పంచాయతీ బీసీ కాలనీలో 7 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎంపీపీ లతబాలాజీ అన్నారు.గురువారం ఆ కాలనీ వాసుల కోరిక మేరకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి కృషితో నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపుగా పంచాయతీలలో 90 శాతం సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశామని అంతా డిఫెన్స్ నారాయణస్వామి చొరవతో నిర్మించినట్లు తెలిపారు.కోనేరులో కోటి రూపాయలతో నేరాలు మండపం, కాశీ విశ్వేశ్వర ఆలయానికి 70 లక్షలతో నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఇంత అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 20 24 లో మళ్లీ గెలిపించి సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన్ మురళి,కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**విశాలాంధ్ర -చిత్తూరు:** చిత్తూరు రూరల్ మండలం చర్లపల్లి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. చెర్లోపల్లి వద్ద రోడ్డు డివైడర్ను కారు ఢీ కొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది..మైసూర్ కు చెందిన కొందరు కారులో తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి మైసూర్ కు వెళ్తుండగా మార్గమధ్యంలో చెర్లోపల్లి వద్ద కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొనంది. దీంతో కారులో ఉన్న ముగ్గురు మహిళలు మృతిచెందగా డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. డ్రైవర్ ను మెరుగైన వైద్యం కోసం వేలూరు సిఎంసి ఆసుపత్రికి తరలించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న తాలూకా సిఐ గంగిరెడ్డి ఎస్ఐ ఉమామహేశ్వర్ దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

## టిడిపిలో చేరిన వైసిపి నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ పరిధిలోని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కొలమాసనపల్లి, గంగారపూర్, దుగ్గినవారి పల్లి,మారుమూరు, కూర్మాయి, బేలుపల్లి క్రాస్, సాకేవూరులలో ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. కొలమాసనపల్లె గ్రామంలో పార్టీ జెండాను ఎగరవేసి స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత ఆయనకు 108 టెంకాయలతో దిష్టి తీసి నినాదాలు చేపట్టారు. తదనంతరం పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఇక సాకేఊరులో జరిగిన కార్యక్రమానికి పూతలపట్టు నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ మురళీమోహన్ హాజరు కాగా అక్కడ ప్రజలను ఉద్దేశించి మాజీ మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు నాగరాజు రెడ్డి,వెంకటరత్నం, గణేష్,జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, వెంకటమునిరెడ్డి, సెల్వరాజ్, మురళి, ఆనంద్,షరీఫ్, జగదీష్, మాజీ సర్పంచ్ బాబు, తదితరులతో పాటు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు మరియు జన సైనికులు లతోపాటుపార్టీలో చేరిన వారిలో.... రాము, హైదర్, వాసు,వేణు,శివరాం కృష్ణ, హరి (బాబు ), ఇమ్రాన్, ఖాసీం, లక్ష్మి నారాయణ, మునిరత్నం, మణి తదితరులున్నారు.

## వారిది ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సం

--- డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ ---

విశాలాంధ్ర - పలమనేరు : ఏపీకి అనుకొని ఉన్న కర్ణాటక రాష్ట్రం ములబా గల్ తాలూకా తిమ్మరాజు పల్లి వద్ద నూతనంగా ప్రారంబి .స్తున్నటు వంటి వారిది ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ను ఆహ్వా నించారు. స్కూల్ యాజమా న్యం ఆధ్వర్యంలో మంజునాథరెడ్డి చేతుల మీదుగా గౌరవ సత్కారం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తనను ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ పిల్లల గురించి తల్లిదండ్రులకు ఒక సందేశం అందించారు. ఇప్పటి కాలంలో పిల్లలు స్మార్ట్ ఫోన్లుకు అలవాటు పడుతున్నారని స్మార్ట్ ఫోన్లో లో ఉన్న 500జిబి, 250 జిబి గురించి తెలుసుకుంటున్నారు. కానీ పిల్లల తలలో ఉన్న రెండు లక్షల జి బి గురించి మర్చిపోతున్నారని తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని పిల్లలకు మంచి మార్గంలో నడిపిస్తే ఎందరో అబ్దుల్ కలాంలు లాంటి ఐఏఎస్,ఐపీఎస్ ఆఫీసర్లు, అవుతారని తెలిపారు. వారిది అంటే మహాసముద్రం మంచి పేరుతో ప్రారంభమైనటువంటి స్కూల్ ముందు అభివృద్ధి చెందుతూ యూనివర్సిటీ లెవెల్ కి వెళ్లేలాగా అభివృద్ధిదశలో వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మంజునాథరెడ్డి, వారధి స్కూల్ యాజమాన్యంతోపాటు తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ ట్రస్ట్ కి ఐదు లక్షలు విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి బెంగళూరు వాస్తవ్యులు మురళీకృష్ణ మహేశ్వరి 5,01,000 రూపాయలు చెక్ రూపంలో ఆలయ చైర్మన్ ఏ. మోహన్ రెడ్డి దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మండల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తున్నామని ఎంపీపీ సురేంద్రనాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాల యంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంఈఓ సిద్దరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ప్రజాప్రతి నిధులు పాతశాలలను పర్యవేక్షించి మరింత ఉన్నతికి సూచనలు ఇవ్వా లని కోరారు. ఈ సమావేశంలో వైద్యధికారిణి జానకిరావు మాట్లాడు తూ మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. హౌసింగ్ ఏఈ త్యాగరాజు మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని లబ్ధిదారులు సకాలంలో ఇల్లు పూర్తి చేసేందుకు ముందుండాలని అన్నారు. ట్రాన్స్ కో ఏఈ పురుషోత్తం మాట్లాడుతూ మండలంలో నాణ్యమైన విద్య సరఫరా చేస్తున్నామని , అదనంగా 6 సబ్ స్టేషన్లు మంజూరైన సబ్ స్టేషన్ లు పూర్తి చేయడం జరిగిం దన్నారు. వెలుగు ఏపీఎం చంద్రమోహన్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధికి విరివిగా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని సభ్యులు రుణాల సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు రాశీ, ఈశ్వరి, ఎంపీటీసీలు సర్పంచ్లు పాల్గొన్నారు.

## చిత్తూరు వైసీపీలో విభేదాలు

**విశాలాంధ్ర -చిత్తూరు:** చిత్తూరు నియోజకవర్గంలో వైసీపీలో మరో మారు వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. గత కొంతకాలంగా చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసలకు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం చిత్తూరు నగరంలో వైసిపి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని కట్టమంచి వద్ద కళ్యాణ మండపంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేజ్ పైకి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డిని ఆహ్వానించలేదు. తదుపరి నాగయ్య కళాక్షేత్రం వద్ద జరిగిన బహిరంగ సమావేశం ఆయన పేరు ప్రస్తావించుకోవడంతో ఆయన అలిగి వెనుతిరిగాడు. అతనితోపాటు భారీ సంఖ్యలో ఆయన వర్గీయులు సమావేశం నుంచి వెళ్లిపోవడంజరిగింది.ఈసంఘటననగరంలోనివైసీపీశ్రేణుల్లోచర్చనీయాంశంగా మారింది. అయితే బహిరంగ సభలో పలువురు మంత్రులు ఎంపీలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో స్థానిక శాసనస భ్యుడైన శ్రీనివాసులు తదుపరి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించడం విశేషం .దీనిపైన కూడానగరంలోని వైసీపీ కార్యకర్తలు చర్చించుకోవడం జరిగింది.

# గుజిరిషాప్ యజమాని హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### 10,000 రూపాయలు విలువ చేసే 39 కిలోల పాతవస్తువులు స్వాధీనం

**విశాలాంధ్ర- సత్యవేడు:**సత్యవేడు మండలం కేంద్రంలో ఐదు నెలల క్రితం జరిగిన గుజిరి వ్యాపారి హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడు గిరి(29)ని అరెస్టు చేశారు.నిందితుడు నుంచి 10,000 రూపాయలు విలువచేసే 39 కిలోల మూడు సంచుల పాత వస్తువులతో పాటు మొబైల్ ఫోన్,ఇనుప రాడ్, స్పానర్, మోటార్ సైకిల్ వీల్ బోల్ట్,ఇతడి బిందె, దీపపు స్తంభాల విడిభాగాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.దీనికి సంబంధించి గురువారం సత్యవేడు సర్కిల్ కార్యాలయంలో సీఐ శివ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు అధ్యక్షతన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను మీడియా ముందు ప్రవేశపెట్టారు . ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు కేసు వివరాలను వెల్లడించారు.తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి జిల్లా వెంకటాచల పురంకు చెందిన మైఖేల్ రాజ్ సత్యవేడు పట్టణం చెన్నై రోడ్డులో గుజిరి షాప్పు ( పాత సామాన్లు ) నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మే 30వ తేదీన రాత్రి రెండు గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి షాప్లో ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. అలికిడి విని నిద్రలోంచి మైఖేల్ రాజ్ లేవడంతో ఒక్కసారిగా దొంగ రాడ్డుతో తలపై కొట్టి కింద పడేశారు. చనిపోయాడని అనుకుని షాప్లో ఉన్న కొన్ని గుజిరి మూటలు దొంగతనముగా తీసుకొని వెళ్ళిపోయారు. తీవ్రముగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉన్న మైఖేల్ రాజ్ను కుటుంబ సభ్యులు చికి త్స నిమిత్తము చెన్నై ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ 2023 జూన్ 5వ తేదీన మైకేల్ రాజ్ మృతి చెందాడు.ఈ విషయముపై స్థానికంగా ఉన్న మైఖేల్ రాజ్ సమీప బంధువు శేఖర్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అయితే హత్యకు సంబంధించి ఏ ఒక్క ఆధారం లభించకపోవడం వల్ల ఇది మిస్టరీగా మారింది.లోతైన విచారణ జరిపి కేసును చేదించాలన్న ఉద్దేశంతో ఈ కేసు దర్యాప్తు బాధ్యతను వరదయ్య పాలెం ఎస్సై నాగార్జున రెడ్డికి అప్పగించారు.ఈ క్రమంలో పాత నేరస్తులు, దొంగతనాలపై నిఘా ఉంచిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తు ప్రారంభిం చారు.ఈ నేపథ్యంలోనే సత్యవేడు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వరదయ్యపాలెం ఎస్ఐ నాగార్జునరెడ్డి తమ సిబ్బందితో సత్యవేడు చుట్టు ప్రక్కల గ్రామాలలో రాత్రి గస్తీ నిర్వహిస్తుండగా సత్యవేడు హరిజనవాడకు చెందిన యం. గిరి అనే అతను మోటార్ సైకిల్లో స్పానర్, ఐరన్ రాడ్ పెట్టుకొని స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా పోలీసుల కంటపడింది. పోలీసులను చూసిన గిరి మోటార్ సైకిల్పై పారిపోతుండగా పోలీసు సిబ్బంది అతనిని వెంబడించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించడంతో అసలు విషయం బయట పడింది.గుజరి వ్యాపారస్తుడు మైకేల్ రాజును ఇనుప పైపుతో కొట్టి తీవ్రంగా గాయపడం.షాపులో ఉన్న పాత సామాన్ల మూటలను దొంగలించుకుని వెళ్ళినట్లు పోలీస్ విచారణలో నిందితుడు గిరి అంగీకరించారు.పైగా నిందితుడు ఇదివరకే ఓ మోటర్ దొంగతనం కేసులో ముద్దాయిగా ఉన్నారు. దీంతో అతను వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన స్పానర్, ఇనుప పైపు (రాడ్)తో పాటు మోటార్ సైకిల్, సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు గిరి సత్యవేడు పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తిగా పోలీసులు తేల్చారు.ప్రస్తుతం తమిళనాడు తిరువల్లూరు జిల్లా నైవేలి గ్రామంలో నివాసముంటున్నట్లు డిఎస్పి శ్రీనివాసరావు చెప్పారు.నిందితున్ని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు అన్నారు.సరైన ఆధారం లభించక పోయినా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ రెడ్డి సూచనలు మేరకు కేసును స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డి,పోలీసులు నరేష్, కుప్పారావు, రఘు తదితర బృందం ఛాలెంజ్గా తీసుకొని దర్యాప్తు జరపడం వల్ల కేసును చేదించారు.ఈ సమావేశంలో శేఖర్,హెడ్ కానిస్టేబుల్స్ మునిరాజ, ప్రతాప్, కానిస్టేబుల్స్ నరేష్,కుప్పరావు, రఘు,హరి ప్రసాద్,మణికంత,అశోక్, హెూం గార్డ్స్ సుమన్,ప్రవీణ్, సుధీర్ పాల్గొన్నారు.కేసును చేదించిన ఎస్సైలు, సిబ్బంది 13 మందికి డీఎస్పీ శ్రీనివాసరావు రివార్డులను అందించారు.

# విశాలాంధ్ర తిరుపతి జిల్లా



## ప్రజాసేవ చేసేందుకు అవకాశం ఇవ్వండి

--- తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ---

విశాలాంధ్ర - పాకాల : ప్రజాసేవ చేసేందుకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. గురు వారం పాకాల మండ లంలోని చిన్న గోర్పాడు గ్రామపంచాయతీలో మోహిత్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బిల్లయ్య గారి పల్లి హరిజనవాడ , బిల్ల య్యగారిపల్లి ,చిన్న గోర్పా, గుడార్ల బండ ,కొత్త వడ్డేపల్లి , కొత్తూరు, శ్రీరామాపురం ,దిగువ గొల్లపల్లి హరిజ నవాడ గ్రామాలలో గడపగ డపకు పర్యటించి ప్రభుత్వ పనితీరును ,సంక్షేమ పథకాల అమలు, పం చాయతీలో జరిగిన అభివృద్ధిని వివరి ంచారు. 1.94 కోట్ల రూపాయల నిధులతో పంచాయతీలో పలు అభి వృద్ధి పనులు పూర్తి చేశామని , 3.17 కోట్ల సంక్షేమ నిధులు పంచా యతీలోని ప్రజలకు అందాయని తెలిపారు.ప్రభుత్వ పథకాల బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను అధికారులతో మాట్లాడి పరిష్కా రానికి చొరవ చూపారు. ప్రజా శ్రేయస్సుకు పరితపించే వారినే ఎన్నిక లలో గెలిపించుకోవాలని ,తన తండ్రి చంద్రగిరి ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజ కవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశార న్నారు. ఆయన తనయుడిగా అదే విధంగా పనిచేస్తానని వచ్చే ఎన్ని కల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎంపిడిఓగా బాలాజీ నాయక్

తిరుపతి రూరల్ ఎంపిడిఓగా రమేష్ బాబు బదిలీ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ఎంపిడిఓగా బి. బాలాజీ నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి రూరల్ మండల ఎంపిడిఓ వెంకటనారా యణ పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి ఎంపిడిఓగా పనిచే స్తున్న రమేష్‌బాబును తిరుపతి రూరల్ ఎంపిడిఓగా బదిలీ చేశారు. దీంతో ఆయన స్థానంలో బాలాజీ నాయక్ బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవిచంద్ర ఆధ్వర్యంలో ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ మహేశ్వరయ్య, ఈఓపీఆర్డి శశిరేఖ, కార్యాలయ ఉద్యోగులు,పంచాయతీకార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నరసమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలంలోని పుదూరు ఎంపీటీసీ సభ్యులు నరసమ్మను గురువారం స్థానిక శాసనస భ్యులు కిలివేటి సంజీవయ్య పరామర్శించారు.గత నాలుగు రోజుల క్రితం ఎంపీటీసీ నరసమ్మ భర్త దయానందం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెలి వేటి సంజీవయ్య కుప్పరగుంటలోని నరసమ్మ నివాసానికి చేరుకునే ఆమెను పరామర్శిం చారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నరస మ్మకు ఆర్థిక సహాయం అందించి,ఆమె కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైసిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయు డుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,వైసిపి నాయకులు లక్ష్మీనారా యణ రెడ్డి, తదితరులుఉన్నారు.

## పిళ్ళారికోనలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని పిళ్ళారికోనలో గురువారం శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం తిరుపతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో సుమారు 50 పశువులకు గర్భ కోశపరీక్షలు 60 పశువులకు సాధారణ చికిత్సలు 110 పశు వులకు డోటి కింగ్ మందులు పిచికారీ చేశారు పశువులకు కావలసిన మందులను విర్ బ్యాక్ కంపెనీ ప్రతినిధులు ఉచితంగా చేశారు శ్రీ వేంకటేశ్వర పశు వైద్యశాల తిరుపతి జాతీయ సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వాణి నాగేందర్ రెడ్డి నవీన్, రంగమ్మ ,అనూష, కళాశాల ప్రొఫెసర్లు మదన్ హేమ్ కుమార్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు బండి శేఖర్ రెడ్డి,సిరిపి రెడ్డి ఇరగమ రెడ్డి, మోదుగ పాళ్యం బాలేశ్వర్,సిరిపిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసచార్యులు కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్థికసాయం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట రామమందిరం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల శ్రీనివాసచార్యులు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కనమర్లపూడి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో గురువారం నాయుడుపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు గొట్టిముక్కల శ్రీనివాసచార్యులు నివాసం వద్ద వారి కుటుంబ సభ్యు లకు 80,000 నగదు అందజేశారు. తమకు ఎంతో ఆత్మీ యులుగా ఉన్నటువంటి శ్రీనివాసచార్యులుఇకలేరుఅన్నవాస్తవాన్ని తమ మనసు అంగీకరించ డంలేదన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ,నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం తర ఫున ఆదుకుంటామని వారు వారికుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.ఈకా ర్యక్రమంలో నాయుడు పేట ఆర్యవైశ్య సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కేశవరెడ్డి మృతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పెరుమా ళ్లపల్లికి చెందిన కుప్పిరెడ్డి కేశవరెడ్డి మృతికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. పుత్తూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన కేశవరెడ్డి భౌతిక కాయానికి గురువారం ఆయన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. మంచి మనసు కలిగి అందరితో కలసి మెలసి సర దాగా జీవనం సాగించే కేశవరెడ్డి ఆకస్మిక మరణం తనను ఎంతో కలచి వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం ఆ కుటు ంబంతో పాటు తమకు తీరని లోటన్నారు. అందరికీ మంచి జరగాలని కోరు కునే కేశవరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థి స్తున్నట్టు ఎమ్మెల్యే చెవిరెడ్డి స్పష్టం చేశారు.

## భూసేకరణ వేగవంతం చేయండి : ఆర్‌డిఓ

విశాలాంధ్ర - వడమాలపేట : టిటిడి ఉద్యోగుల ఇంటిస్థలాల సం బంధించిన భూసేకరణ వేగవంతం చేయాలని, టిటిడి ఎయిడెడ్ సొసైటీ త్వరగా అందిచాల్సి వుందని తిరుపతి ఆర్‌డిఓ నిశాంత్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం వడమాలపేట మండలం పాదిరే డు అరణ్యం , ఎస్.వి.పురం నందు జరుగుతున్న రెండవ విడత భూసే కరణ పనులను తిరుపతి ఆర్ డి ఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వడ మాలపేట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమావేశయ్యారు. ఆర్ డి ఓ సూచనలిస్తూ రెండవ విడతకు సంబంధించి దాదాపు 100 నుండి 130 ఎకరాలు అవసరమున్నదని త్వరగా భూసేకరణ పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు. పట్టాదారుల అభిప్రాయ సేకరణ కూడా చేపట్టాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో స్పందన ఆర్జీల పెండింగ్ , పరిష్కారం పై సమిక్షని ర్వహించి ఎట్టి పరిస్థిల్లో నిర్ణీత సమయంలో అర్థవంత పరిష్కారం చూ పాలని సూచించారు. ఆర్‌డిఓ పర్యటనలో తహసిల్దార్ సుబ్ర హ్మణ్యం ,రెవెన్యూ సిబ్బంది వున్నారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- నవంబర్ 18న పంచమి తీర్థానికి అమ్మవారి పుష్కరిణి ముస్తాబు
- టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మో త్సవాలను వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో శ్రీ ఏవీ.ధర్మారెడ్డి అధికారులను ఆదేశిం చారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతర టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఈవో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, తిరుపతి మున్సి పల్ కార్పొరేషన్, పోలీసు అధి కారులతో సమన్వయం చేసుకుని అమ్మవారి బ్రహ్మోత్స వాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా ఏర్పా ట్లు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. నవంబర్ 14న గజ వాహనం, 18న పంచమి తీర్థానికి విశేషంగా భక్తులు వచ్చే అవ కాశం ఉందని, పోలీసుల అధికా రులతో సమన్వయం చేసుకొని ట్రాఫిక్ క్రమబద్దీకరణ, బారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పంచ మితీర్థం నాడు శ్రీవారి పడి ఊరే గింపు అలిపిరి పాదాలమండపం నుంచి మొదలవుతుందని, కోమ లమ్మ సత్రం, పసుపు మండపం మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని తెలిపారు. దారి పొడవునా గజరాజులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని, తిరుపతి కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పుష్కరిణి స్నానం కోసం వచ్చే భక్తులు వేచి ఉండేందుకు నవజీవన్ కంటి ఆసుపత్రి, జిల్లా పరిషత్ హైస్కూల్, పూడి రోడ్డు వద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయాలని, ఇక్కడ భక్తుల కోసం క్యూలైన్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. పంచమి తీర్థానికి ముందస్తుగా జిల్లా ఎస్పీతో కలిసి భద్రతా ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయా లని నిఘా, భద్రత అధికారులను ఆదేశించారు. పంచమి తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అవసర మైన న్ని తాగునీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అదనంగా పారి శుద్ధ్య సిబ్బం దిని ఏర్పాటు చేసుకో వాలని ఆరోగ్య విభాగం అధికా రులకు సూచించారు. నవంబరు 7న కోయిల్ ఆళ్వార్ తిరుమ ంజనం, 9న లక్ష కుంకుమార్చన, అంకురార్పణకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులకు సేవలందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలన్నారు. ఈ సమా వేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అర్చక స్వాములు బాబుస్వామి, మణికంఠ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో వైసిపి ముందంజ : నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలోలి అమ్మవారిపేట సచివాలయం పరిధిలోని 5వ వార్డు లోను (4వ రోజు ) గడపగడపకు మన ప్రభుత్వంలి రాష్ట్రంలో పారదర్శ కంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.... మన రాష్ట్రకమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ,వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.అమ్మవారిపేట సచివాలయం 5వ వార్డు వార్డు పరిధిలో లిఉదయం 6:30 గంట లకు ఆయన ప్రతి గడప గడపకు తిరుగుతూలిప్రజలకు అంది స్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిం చడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా.

## నిరుపేదలకు చీరలు పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఫిజియోథెరపీ డాక్టర్ దేవరపు చంద్రశేఖర్ రెడ్డి, స్వాతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గూడూరులోని బాలాజీ నగర్‌లో 50 మంది నిరుపేద మహిళలకు చీరలు, వెజ్ బిర్యానీ పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిసేవాసంస్థ అధ్య క్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రా ము,వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, పిల్లిల శీను, ఆక్వారమేష్, తనూజ్‌కుమార్, శ్రీహరి, నాగరాజు, కృష్ణా రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీని గెలిపించుకుందాం : బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుం దామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి కోరారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నారా చంద్రబాబు నాయుడుపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకు అండగా నిలబడాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు షాకీర్ అలీ, అస్మత్, ఎంఎస్ రెడ్డి. ఆర్ముగం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల మెట్టలో బాబుతో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని 14వ వార్, బొగ్గు లమిట్ట నందు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పోలేరమ్మ గుడి వద్ద లాంఛనంగా ప్రారంభించి, బాబు షూరిటీ - భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ - భవిష్య త్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో పత్రాలను లబ్ధిదారులకు అందజే స్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జి వర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్య క్షులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, పట్టణ కమిటీ, వార్డ్ కమిటీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సంక్షేమం.. సంతోషం..

- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం
- జాతరను తలపించిన రామాపురం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : పచ్చని తోం ణాలు.. ప్రతి వీధిలో అరటి చెట్లు.. గడప గడపలో పూల వర్షం.. బాణా సంచా మోత.. దప్పుల చప్పు డు.. కోలాటాలు.. వెరసి జాతరను తలపించేలా మం డలంలోని సి.రామాపురం పంచాయతీ సర్వా ంగ సుందరంగా తీర్చి దిద్దారు. రామాపురం, దిగువ రామాపురం, దళిత వాడ, ఆది ఆంధ్ర వాడలతో పాటు కన్నెవారి ఇండ్లులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వ హించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. పండుగ వాతావరణంలో గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సంక్షేమ జాబితా లను అందజేశారు. సంక్షేమ పథకాలు వివరిస్తూ స్థానిక ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమంపై ప్రతి ఇంటా సంతోషం..!జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపిందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్పష్టం చేయడంతో మహిళలు మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి కులం, మతం, పార్టీ అన్న తేడా లేకుండా అందరినీ ఒకేలా చూసి సంక్షేమం, అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టారని స్థానిక ప్రజలు తమకు జరిగిన మేలు గుర్తు చేసుకు న్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు మేలు చేసిన చెవిరెడ్డి బిడ్డను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. చివరగా ప్రతి గడపలో పూలుతో ఆశీస్సులు అందిస్తూ కర్పూర హారతులు పట్టి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి పై తమకున్న అభిమానాన్ని చాటుకు న్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె సుబ్రహ్మణ్యం రెడ్డి,ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, జడ్పిటిసి వల్లేటి డిల్లీ రాణి, ఎంపిటిసి కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,పంచాయతీ అధ్యక్షుడు కొట్టే వేణనాథంరెడ్డి,పుష్ప కాంత్ రెడ్డి, మురళి రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి,టి గిరిధర్ రెడ్డి, కవిత, జ్యోతి, పి.చిట్టెమ్మ,సుకన్య, మండలంలోని వైఎస్ ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు సచివా లయం సిబ్బంది వాలంటీర్లు తిరుపతి రూరల్ మండలం మండలం లోని సర్పంచ్ లు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 19న నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్లు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : జబర్దస్త్ ఆర్పీ బ్రాండ్ రాష్ట్రంలో ఆరంభమై అశేష ప్రజాదరణ పొందు తున్న నెల్లూరు పెద్దిరెడ్డి చేపల పులు సు రెస్టారెంట్లు ఈనెల 19న తిరుపతి నగరంలో ప్రారంభం కానున్నాయి. ఈమేరకు చింతచేను రోడ్డులోని స్టార్ లైట్ హోటల్ ఎదురుగా నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్లకు సంబంధించిన సాంప్రదాయ కట్టెల పొయ్యితో నూత నంగా ఏర్పాటు చేసిన అతి పెద్ద కిచెన్ సెంటర్ ను గురువారం ఉదయం పూజలు చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్ల అధినేత జబర్దస్త్ ఆర్పీ విచ్చేసి తిరుపతి రెస్టారెంట్ల ఫ్రాంచేజి ప్రతినిధులు వంశీకృష్ణ, ఏడుకొండలు, బాలాజీ కిరణ్,చంద్రశేఖర్, సుబ్రమణ్యం లతో కలిసి కిచెన్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జబర్దస్త్ ఆర్పీ మాట్లాడుతూ నెల్లూ రుకు చెందిన తాను నెల్లూరు చేపల ప్రత్యేకతను గుర్తించి అత్యంత ప్రసిద్ధి గాంచిన బ్రాండ్ నెల్లూ రు పెద్దారెడ్డి చేపల పులు సుతో కూడిన ఆరోగ్యకరమైన, ఆనంద కరమైన ఆహారాన్ని ప్రజలకు అందిం చాలనే ఉద్దేశం ఏడాది డిసెంబర్ 9 హైదరాబాద్‌లో నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాల రెస్టారెంట్ ను ఆరం భించి అనతి కాలంలోనే విశేష ప్రజాద రణ పొందడం జరిగిందన్నారు.తమ బ్రాంచ్ల ద్వారా అనుభజ్ఞులైన మాస్టర్స్ తో,ఒక ప్రత్యేక ఫార్ములాతో నోరూరించే అన్ని రకాల చేపల పులుసులతో పాటు రాగి సంగటి, వైట్ రైస్ వంటి ఆహార పదార్థాలు అందిస్తూ ప్రభంజనం సృష్టిస్తు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుపతి వారితో ఫ్రాంచేజీతో పదార్థాలు అందిస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే తిరుపతి వారితో ఫ్రాంచేజీతో తిరు పతి ప్రజలకు తమ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులు సు వంటకాలు అందించడం మహ ద్భాగ్యమన్నారు.తమ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు మరింత విస్తరణలో భాగంగా చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు సంబంధించిన ఫ్రాంచేజీలను అందిస్తున్నట్లు తెలిపారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కు పాదం

--- హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ ---

విశాలాంధ్ర - తిరుపతి: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఆదేశాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ తెలిపారు. తిరుపతి నగరంలో గురువారం ప్లాస్టిక్ విక్రయాలపై కార్పొరేషన్ ప్రజా ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ దాడులు నిర్వహించారు. 85 కేజీల మేర సింగిల్ యూజ్ ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు, సీజ్ చేసి, సుమారు 72 వేల రూపాయలు అపరాధ రుసుము విధించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన మేరకు 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయం, వినియోగించడం చట్ట విరుద్ధమన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు, ఫోర్క్ లు, స్ట్రాలు, థర్మాకోల్ ప్లేట్స్, కంటైనర్స్, అర్ధలీటర్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, పాలిప్రోపలిన్ క్యారీ బ్యాగ్స్, వాటర్ ప్యాకెట్స్ వంటివి విక్రయిస్తూ పట్టుబడితే రూ.5 వేలు నుంచి రూ. 25 వేలు వరకు లభ్యతను బట్టి జరిమానా విధిస్తా మన్నారు. అలాంటి దుకాణాలను సీజ్ చేస్తామని, మరొకసారి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారి ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. ఈ దాడుల్లో శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య , సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రి లు, వార్డ్ హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## రాహు-కేతు పూజల్లో రష్యా దేశస్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు పూజల్లో గురువారం 20మంది రష్యా దేశస్థులు పాల్గొన్నారు. మొదట ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం రష్యా దేశస్థులకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని శిల్ప సంపదను చూసి రష్యా దేశస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## బూత్ స్థాయి అధికారులతో సమావేశం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని ఎంపీడీవో కార్యాలయము నందు సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాలకు చెందిన బూత్ స్థాయి అధికారులతో సమావే శము నిర్వహించడం జరిగినది.ఆ సమావేశము నందు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రముని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లకు క్రింది తెలిపిన సూచనలు చేయడం జరిగినది.1. లు అందరూ కూడా 01.01.2024 కి 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరి కీ ఫార్మ్ 6 తీసుకోవాలి అని మరియు 17 సంవత్సరాలు పూర్తి అయ్యి 18వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వారినిగా చేర్చవలెనని తెలియచేసినారు. 2. చనిపోయిన వారిని మరియు శాశ్వతముగా గ్రామము వదిలి వెళ్ళిన వారిని మరియు పెళ్లి చేసుకొని గ్రామము వదిలి వెళ్ళిపోయిన వారిని మరియు ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగిన వారిని ఫార్మ్ 7 ద్వారా తొలగించాలి అని 3. మరియు ఒక ఇంట్లో పది కంటే ఎక్కువ ఓట్లు ఉన్నవారిని మరియు ఏవైనా కరెక్షన్స్ ఉంటే వాటిని కూడా ఫార్మ్ 8 ద్వారా సరిచేయవలెనని 4.ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలింగ్‌స్టేషన్‌కిమార్చుకొనుటకు ఫార్మ్8షిఫ్టింగ్ ద్వారా మార్చవలేనని తెలియజేయ డం జరిగినది. స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 కి సంభందంచి 09.12.2024 తేదీ వరకులు ఫార్మ్స్ నుంచి తీసుకో వాలి అని తెలియజేసినారు.నవంబరు 4 మరియు 5 తేదీలలో , డిసెంబర్ 2 , 3 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లలో ప్రతి కూడా తమ తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు తప్పక ఉండాలని తెలియజేసినారు. ఈ సమావేశము నందు సూళ్లూరుపేట తాసిల్దార్ రవికుమార్ , దొర వారిసత్రం మండల తాసిల్దార్‌గోపిరెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సూళ్లూరుపేట వారు పాల్గొనడం జరిగినది.

## సామాన్యులు రాజకీయం చేయకూడదా...

చేస్తే ఆ కుటుంబానికి నచ్చదా..జనసేన పై కుల ముద్ర వేయకండి

రాయల్ అన్నది పేరు కాదు, బ్రాండ్... వైసిపి చేసే సాధికారత యాత్రలో న్యాయం లేదు

------ జనసేన పార్టీ తీవ్ర విమర్శలు ------

విశాలాంధ్ర -తిరుపతి : పాలక వైకాపా చేసే సామాజిక సాధికారత యాత్రలో న్యాయం లేదని రెడ్డి పాలన కొనసాగుతున్నదని , ఏ డిపార్ట్మెంట్లో చూసినరెడ్డి సామాజిక వర్గమే ఏలుతు న్నదని మిగిలిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు ఏమయ్యారని జనసేననేతడాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం మీడియా ముందు వారు మాట్లాడుతూ.. సాధికారత యాత్ర అంటే అన్ని కులమతాలకు న్యాయం చేసేలా ఉండాలని అన్నారు.. కానీ ఇక్కడ ఒకే కలానికి చెందిన వారికే న్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అంటే అన్ని కులాలకు సంబంధించిన పార్టీ అని కొనియాడారు. త్వరలో రాబోయేది జనసేన, టిడిపి పాల నని ఆశాభావం వ్యక్తంచేశారు అనంతరం కిరణ్ రాయల్ మాట్లాడుతూ 1999లో తాను రాయల్ యూత్ అని కొందరితో కలిసి స్థాపించామని, తనను చిన్న వయసు నుంచే కిరణ్ రాయల్ గా పిలిచేవారని, నేడు వైసీపీలోని బలిజ కులస్తులు రాయల్ అనే బ్రాండ్ ను వాడుకొని లబ్ది పొం దుతున్నారని, రాయల్ అన్నది పేరు కాదు బ్రాండ్ అని అది తీసుకొచ్చింది మేమేనని దుయ్య బట్టారు..వైసిపి దుర్మార్గ పరిపాలన నుండి ప్రజలు విముక్తులు కానున్నారని రానున్నది జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు..ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు బాబ్జి, మునుస్వామి, కిషోర్, పార్థు, వీరామహిళ, రాజేంద్రలు పాల్గొన్నారు.

## అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం

ఆరుద్ర నక్షత్ర సందర్భంగా రావణాసుర వాహనంపై అగస్త్రేశ్వర స్వామి వారి ఊరేగింపు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న పురాతన రుద్రపాదాల ముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆఖరి రోజు అయిన గురువారం అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం అర్చక స్వాములు వేదమంత్రాలతో నిర్వహించారు. అగస్త్యశ్వర్ల ప్రధాన ఆయుధమైన త్రిశూలానికి పంచ ద్రవ్యాలతో అభిషేకించి, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరించి స్వర్ణముఖి నది జలంలో పవిత్ర స్నాన మాచరింపజేసారు. గురువారం స్వామివారి పుట్టిన నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారిని రావణాసుర వాహనంపై ఉంచి ఆలయ మాడవీధులలో ఊరేగింపు చేశారు.తూర్పు వైపున స్వామివారి వాహనాన్ని కొంత సమయం వేంచేపుచేసి సూర్య భగవానుడి కిరణాభిషేకం చేయించారు. భక్తజన హరోం హర నినాదాలతో రుద్రపాద ముక్కోటి దేవాలయం ప్రతిధ్వనించింది. మధ్యాహ్నం ఆలయ వంశపారం పర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తొండవాడ గ్రామస్తులు యువత సహకారంతో భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేదమంత్రాల పఠనతో ముక్కోటి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముగింపుగా ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అర్చక స్వాములు సుబ్రమణ్య స్వామి ,సహాయక అర్చకులు హేమంత్ స్వామి, ప్రసాద్ స్వామి ఉత్సవాలు పరిసమాప్తి అయినట్లు ప్రకటించారు. రుద్ర పాద ముక్కోటి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించటానికి సహాయ సహకారాలు అందించిన భక్తులకు, తొండవాడ గ్రామస్తులకు ,యువతకు ఆలయం తరపున అభినందనలు తెలుపుతున్నామని ఆలయ వంశపారం పర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి చెప్పారు.